# ప్రభువు రాత్రి భోజనములో యోగ్యత లేకయే పాల్గొనుట

*"కాబట్టి యెవడు అయోగ్యముగా ప్రభువుయొక్క రొట్టెను తినునో, లేక ఆయన పాత్రలోనిది త్రాగునో, వాడు ప్రభువుయొక్క శరీరమును గూర్చియు రక్తమును గూర్చియు అపరాధియగును. కాబట్టి ప్రతి మనుష్యుడు తన్నుతాను పరీక్షించుకొనవలెను; ఆలాగుచేసి ఆ రొట్టెను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలెను. ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు. ఇందువలననే మీలో అనేకులు బలహీనులును రోగులునైయున్నారు; చాలామంది నిద్రించుచున్నారు" (1 కొరింథీయులకు 11:27-30).*

ఎప్పుడు మనము, క్రైస్తవులుగా, క్రీస్తు స్థాపించిన ప్రభువు రాత్రి భోజనపు బల్ల చుట్టు చేరినప్పుడు, మనము పావనమైన యేసు మరణమును జ్ఞాపకము చేసికనుటయందు నిమగ్నులమగుతాము. పౌలు యిలా వ్రాశాడు, "మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు" (1 కొరింథీయులకు 11:26). మనము ఈ ప్రభువు రాత్రి భోజనమును గైకొనునప్పుడు, మన పనులు సంఘపు ఐక్యతను ప్రతిబింబిస్తాయి, మన హాజరు మనము పొందిన రక్షణను ప్రకటిస్తుంది, మరియు మన ధ్యానము బలిగా అర్పించబడిన యేసు మరణమును ప్రచురించుతుంది.

ప్రారంభ క్రైస్తవులు వారు ప్రతి వారపు మొదటి దినమున కూడినప్పుడు ఈ ప్రభువు రాత్రిభోజనములో పాలుపొందిరి (హెబ్రీయులకు 10:25; 1 కొరింథీయులకు 16:1, 2 చూడుము). క్రమమైన దేవుని ఆరాధన భాగముగా ప్రభువు రాత్రి భోజనమును వారు భుజించి మరియు త్రాగిరి. పౌలు 1 కొరింథీయులకు 11వ అధ్యాయంలో కొరింథీయులను గద్దించి వారంలో మొదటి దినమున క్రమముగా ప్రభువు రాత్రి భోజనమునకు వారు కూడినప్పుడు ఆచరించాలని సూచించాడు (అపొస్తలుల కార్యములు 20:7; 1 కొరింథీయులకు 11:20).

కొరింథీయులు ప్రభువు రాత్రి భోజనములో పాల్గొనునప్పుడు పాలుపొందుట వారు సక్రమముగా ఆచరించుటలో తప్పిపోవుచుండిరి. వారి చర్యలు అపొస్తలులు గద్దించి చివాట్లు పెట్టునట్లు చేసినవి: "మీరందరు కూడివచ్చుచుండగా మీరు ప్రభువు రాత్రి భోజనము చేయుట సాధ్యముకాదు. ఏలయనగా మీరు ఆ భోజనము చేయునప్పుడు ఒకనికంటె ఒకడు ముందుగా తనమట్టుకు తాను భోజనము చేయుచున్నాడు; ఇందువలన ఒకడు ఆకలిగొనును మరియొకడు మత్తుడవును" (1 కొరింథీయులకు 11:20, 21). పౌలు చివాట్లు పెట్టుటలో ప్రభువు రాత్రి భోజనము యొక్క పవిత్రతను మనము చూస్తాము, దానిని అపహసించుటలో దుఃఖమును చూస్తాము మరియు క్రైస్తవులు ఆత్మీయ జీవితమునకు దీని ఆవశ్యకతనూ చూస్తాము. క్రొత్త నిబంధనలో ప్రభువు రాత్రి భోజనములో అయోగ్యముగా పాల్గొనుట గురించిన బలమైన వాక్యములను 1 కొరింథీయులకు 11:27లో స్థాపించబడినవి: "కాబట్టి యెవడు అయోగ్యముగా ప్రభువుయొక్క రొట్టెను తినునో, లేక ఆయన పాత్రలోనిది త్రాగునో వాడు ప్రభువుయొక్క శరీరమును గూర్చియు రక్తమును గూర్చియు అపరాధియగును."

మనమందరము "అయోగ్యముగా" అని సూచించిన మాటలను గురించి లోతుగా ఆలోచించాలి. గ్రీకులో ఇది *anaxios* అనే ఒకే ఒక పదము. ఒక క్రియా విశేషణము. ప్రభువు రాత్రి భోజనమును తీసుకునే విధానమును సవరించునది. అది ప్రవర్తనకు సంబంధించినది. NASB బైబిలు దీనిని స్పష్టతకు రెండు పదములలో తర్జుమాచేసింది "unworthy manner." ఈ సందర్భమునుండి ఆలోచించు, మనము ఎలా అయోగ్యముగా ప్రభువు రాత్రి భోజనములో పాల్గొనగలము?

## తప్పు ఉద్దేశముతో

*మనము తప్పు ఉద్దేశముతో చేసినప్పుడు ప్రభువు రాత్రి భోజనములో పాల్గొంటాము.* ప్రభువు రాత్రి భోజనములో యోగ్యతలేక ఒక బాహుళ్యమైన ఉద్దేశము ఉంది. దానిని ప్రభువు మరణమునకు జ్ఞాపకార్థముగా మనము భుజింపవలసి ఉంది. పౌలు యిలా చెప్పాడు, "మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు" (1 కొరింథీయులకు 11:26). మనకొరకు అందించబడిన ఆయన శరీరమును మనము జ్ఞాపకము చేసుకొనినప్పుడు మరియు ఆయన రక్తము మనలను క్షమించుటకు చిందించబడెనని ధ్యానించాలి.

## తప్పు ప్రాధాన్యతతో

*మనము తప్పైన ప్రాధాన్యతతో పాల్గొంటే అయోగ్యముగా పాల్గొన్నాము.* కొరింథులో క్రైస్తవులు వారి ప్రేమవిందు, భౌతికమైన భోజనము, ప్రభువు రాత్రి భోజనముకంటె విన్నగా ఎంచి వారందరు కలసి భుజిస్తారు. వారి హృదయములు ముందుగానే ఆక్రమించబడి యుంటాయి. నిశ్చయముగా, పౌలు చెప్పినప్పుడు యిలా చెప్పాడు, "ఏలయనగా మీరు ఆ భోజనము చేయునప్పుడు ఒకనికంటె ఒకడు ముందుగా తనమట్టుకు తాను భోజనము చేయుచున్నాడు; ఇందువలన ఒకడు ఆకలిగొనును మరియొకడు మత్తుడవును" (1 కొరింథీయులకు 11:21). వారి ఆకలి, వ్యక్తిత ఆశలు, మరియు స్వప్రయోజన తత్వములు ఈ క్రైస్తవులను నడిపించునవి. వారు వారి సొంత ఎజెండా ప్రకారము భుజించారు, ప్రభువు ఎజెండా కాదు. అలాంటి పరిస్థితుల మధ్య, వారు భక్తితో, ఆలోచనతో, మరియు ఆయన ఆజ్ఞాపించిన దానిపై కేంద్రీకరించబడుటతో యేసు మరణమును జ్ఞాపకము చేసికొనుట లేదు.

## సరికాని ఆత్మ

*మనము మన హృదయములలో తిరుగుబాటు చేయు ఆత్మతో ప్రభువు రాత్రి భోజనమునకు వస్తే మనము అయోగ్యముగా తిని మరియు త్రాగుతాము.* యేసు మనకొరకు ఏమిచేశాడో దానిని ప్రశంసించునట్లు ప్రభువు రాత్రి భోజనము మనలను అనుమతిస్తుంది, కాని అది యేసు సహింపునకు లోబడునట్లు చేస్తుంది. దానిని చేయునప్పుడు యేసు మనతో అన్యోన్యతను కల్గియుంటాడు. ఆయన ముందు మనము భుజించి మరియు పానము చేస్తున్నప్పుడు మనము ఆయన మరణమును గ్రహించిట్లు మనలను అంగీకరిస్తాడు. ఏ విధేయుడైన క్రైస్తవుడు ఉద్దేశపూర్వకముగా ఈ ప్రభువు రాత్రి భోజనమును విడిచిపెట్టడు.

## ముగింపు

ఎప్పుడైతే ఒకడు ఉద్దేశమును, ప్రభువు రాత్రి భోజనపు ఉద్దేశములను మార్చితే; "లోబరచని" హృదయము లేదా ముందుగా మనస్సులో మరొక దానితో ఆక్రమించబడి యుంటే అతడు "అయోగ్యముగా" ప్రభువు రాత్రి భోజనములో పాల్గొంటాడని ఈ వాక్య భాగము యొక్క సందర్భము సూచిస్తుంది.

మనము ప్రభువు రాత్రి భోజనములో పాల్గొనునప్పుడు ఒక్క క్షణము మనలను మనం అంతః పరిశీలన చేసుకోవాలి. పౌలు యిలా చెప్పాడు, "కాబట్టి ప్రతి మనుష్యుడు తన్నుతాను పరీక్షించుకొనవలెను; అలాగుచేసి ఆ రొట్టెను తిని, ఆ ప్రాతలోనిది త్రాగవలెను" (1 కొరింథీయులకు 11:28). మనము పాలుపొందునప్పుడు, మన ఉద్దేశములను, మన భావము మరియు మన చర్యలు మనము ప్రభువు శరీరము మరియు రక్తమును జ్ఞాపకము చేసుకుంటున్నామని నిశ్చయించుకోవాలి. ఒకడు ప్రభువు రాత్రిభోజనమును అలక్ష్యముగా, అనాలోచితముగా మరియు అసంబంధముగా తీసుకుంటే – అతడు తీవ్రముగా శిక్షింపబడతాడు – "ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు" (1 కొరింథీయులకు 11:29).

---

*"మీరందరు కూడివచ్చుచుండగా మీరు ప్రభువు రాత్రి భోజనము చేయుట సాధ్యముకాదు. ఏలయనగా మీరు ఆ భోజనము చేయుప్పుడు ఒకనికంటె ఒకడు తనమట్టుకు తాను భోజనము చేయుచున్నాడు; ఇందువలన ఒకడు ఆకలిగొనును మరియొకడు మత్తుడవును. ఇదేమి? అన్నపానములు పుచ్చుకొనుటకు మీకు ఇండ్లు లేవా? దేవుని సంఘమును తిరస్కరించి పేదలను సిగ్గుపరచుదురా? మీతో ఏమి చెప్పుదును? దీనిని గూర్చి మిమ్మును మెచ్చుదునా? మెచ్చను" (1 కొరింథీయులకు 11:20–22).*